# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దినపత్రిక

సంపుటి : 02 సంచిక : 78 మంగళవారం 16-12-2025 పేజీలు : 4 వెల : 4/-

Website:- https://www.crimecounter.in/



క్రైం కౌంటర్ News
ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలంగాణ సూర్యాపేట్ జిల్లా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

రిపోర్టర్లు కావలెను

- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


## ఉపాధి హామీ పథకం అమలుపై



మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర చేస్తోందని తెలంగాణ మంత్రి సీతక్క ఆరోపించారు. పథకం పేరును 'వికసిత్ భారత్ ఉ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్' గా మార్చే బిల్లును ఆమె తప్పుబట్టారు. పేరు నుంచి గాంధీజీ పేరును తొలగించడం వ్యతిరేక వైఖరికి నిదర్శనమన్నారు. గతంలో వంద శాతం నిధులు వెచ్చించిన కేంద్రం, ఇప్పుడు వాటాను 60 శాతానికి తగ్గించి.. 40 శాతం భారాన్ని రాష్ట్రాలపై మోపడం అన్యాయమని, ఇది రాష్ట్రాల ఆర్థిక స్థితికి హానికరమని మంత్రి డిమాండ్ చేశారు. కేంద్రం వెంటనే తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి. తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్రం కుట్ర చేస్తోందని ఆమె ఆరోపించారు. కేవలం పథకం పేరునే కాకుండా.. దాని అమలు విధానాన్ని మార్చేలా కేంద్రం వ్యవహరిస్తోందని విమర్శించారు. పేదలకు ఉపాధి భరోసా కల్పించాలన్న మహాత్మా గాంధీ ఆలోచనలకు ఇది పూర్తిగా విరుద్ధమని మంత్రి స్పష్టం చేశారు. ఉపాధి హామీ పథకం పేరును 'వికసిత్ భారత్-గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్' గా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లును మంత్రి సీతక్క తీవ్రంగా తప్పుబట్టారు. పథకం పేరు నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడం ద్వారా.. గాంధీజీ ఆలోచనలు, విలువల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న వ్యతిరేక వైఖరి స్పష్టంగా కనిపిస్తోందని ఆమె ఆరోపించారు. మొదటి నుంచే ఈ పథకం నరేంద్ర మోదీ ప్రభుత్వానికి ఇష్టం లేదని.. అందుకే దశలవారీగా బలహీనపరిచే కుట్రలకు తెరలేపుతోందని విమర్శించారు. కేంద్రం తీసుకుంటున్న ఈ విధానం గ్రామీణ పేదలను, రాష్ట్రాలను శిక్షించే విధంగా ఉందని ఆమె ఆక్షేపించారు. పథకం అమలులో కేంద్రం తన నిధుల వాటాను తగ్గించడంపై మంత్రి సీతక్క అభ్యంతరం వ్యక్తం చేశారు. గతంలో ఈ పథకానికి వంద శాతం నిధులు వెచ్చించిన కేంద్రం.. ఇప్పుడు తన వాటాను 60 శాతానికి తగ్గించి, మిగిలిన 40 శాతం భారాన్ని రాష్ట్రాలపై మోపడం అన్యాయమని సీతక్క అన్నారు. ఈ నిర్ణయం రాష్ట్రాల ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపే నిర్ణయమని.. కేంద్రం తన 'బాధ్యతల నుంచి తప్పించుకునే ప్రయత్నమే'నని ఆమె విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని , గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు జీవనోపాధి భద్రత కల్పించే ఈ కీలకమైన పథకాన్ని కొనసాగించాలని ఆమె డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఆధార స్తంభం వంటిదని, దీనిని బలహీనపరచడం దేశాభివృద్ధికి ఏ మాత్రం మంచిది కాదని ఆమె సూచించారు.

## గోల్ సాధించిన పుట్ బాల్.

- అత్యధిక మెజారిటీతో ఇండిపెండెంట్ అభ్యర్థి బల్గూరి స్నేహ దుర్గయ్య ఘనవిజయం.
- విద్యావంతులు, యువత గ్రామ అభివృద్ధి వైపే అడుగులు.
- నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించిన గణపవరం విద్యావంతులు, మేధావులు, యువత, ప్రజలకు ధన్యవాదాలు.
- గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళతా.
- గణపవరం గ్రామ సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, గణపవరం. డిసెంబర్ 15 ( గురునాథం జిల్లా బ్యూరో) సూర్యాపేట జిల్లా కోదాడ నియోజక వర్గం కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామంలో స్వతంత్ర అభ్యర్థిగా బల్గూరి స్నేహ దుర్గయ్య పోటీలో ఉన్న నాటి నుండి నేటి వరకు ఉత్కంఠ భరితంగానే ఉన్న సంఘటన తెలిసింది. ఎట్టకేలకు స్వతంత్ర అభ్యర్థికి గ్రామ విద్యావంతులు మేధావులు ప్రజలు పట్టం కట్టారు. 1992-93 పదవ తరగతి బ్యాచ్ మొదటినుండి స్నేహకు అండగా ఉంటూ స్వతహాగా వారి ఖర్చులను వారి ఖర్చు పెట్టుకుంటూ వినూత్న రీతిలో ప్రచారం నిర్వహించి విజయానికి ముందడుగు వేశారు. ఈ టెన్త్ బ్యాచ్ గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు చేసిన సంఘటనలను ప్రజలకు తెలియజేయడం వలన వారిలో స్వతంత్ర అభ్యర్థి బలంగా నాటుక పోయారు అనడంలో ఎలాంటి సందేహం లేదు. బల్గూరి స్నేహ దుర్గయ్య గెలుపుకై నిరంతరం కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు . గ్రామంలో విద్యా వంతురాలను, సేవ కార్యక్రమాలలో నేను సైతం అంటూ ముందు ఉండటంవలనే ఈరోజు నా గెలుపు కు మలుపుల బాట వేసినారని గుర్తు చేశారు. గ్రామంలో మొత్తం 3200 మంది ఓటర్లు ఉండగా 12 మంది వార్డు నెంబర్లకు 6 నెంబర్లు మాకు రాగా ప్రత్యర్థులకు ఆరు మెంబర్లు గెలిచారు. నన్ను 250 ఓట్ల మెజార్టీతో గెలిపించిన గ్రామ ప్రజలకు నిరంతరము రుణపడి ఉంటానని అన్నారు. గణపవరం గ్రామంలో 450 సంవత్సరాల చరిత్ర గల వరవర రంగనాయక స్వామి దేవాలయం సౌత్ ఇండియాలోనే అతిపెద్ద దేవాలయం కలదు రాష్ట్రంలోనే గణపవరం గ్రామాన్ని ముందుకు తీసుకెళ్తానని గుర్తు చేశారు. ఈ దేవాలయానికి ముఖద్వారాన్ని 10 వ తరగతి బ్యాచ్ వాళ్ళము 14 లక్షలు కలెక్ట్ చేసి ఈ ముఖద్వారాన్ని ఏర్పాటు చేస్తున్నారు ఈ ద్వారం త్వరగా పూర్తయ్యేందుకు పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తానని గుర్తు చేశారు. "గ్రామంలో యువత అదే పై చేయి"విద్యావేత్త సామాజిక సేవా కార్యక్రమాలలో ముందుండి నడిపించే బల్గూరి స్నేహ దుర్గయ్యను



గెలిపించుకోవడానికి మా ప్రయత్నాలు వృథా కాకుండా మాకు సహకరించిన విద్యావంతులకు, మేధావులకు, యువతకు, గ్రామ ప్రజలకు, ధన్యవాదాలు తెలిపారు. కుల మతాలకతీతంగా మాకు సహకరించిన గ్రామ ప్రజలను నిరంతరం గుర్తుంచుకుంటామని వారి యొక్క ఆహాభావాన్ని వ్యక్తపరిచారు. "గ్రామ సర్పంచ్ స్నేహ దుర్గయ్య"విద్యావంతురాలుని అయినా నన్ను గ్రామ విద్యావంతులు, మేధావులు, యువత, ప్రజలు, 1992-93 పదవ తరగతి బ్యాచ్ కులమతాలకు అతీతంగా నా గెలుపుకై కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా అందరి సహాయ సహకారాలతో ముందుకు సాగుతానని అన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరికి విద్యను ముందుకు పోతానని అన్నారు. గ్రామంలో విద్య, ఉపాధి, ఆరోగ్యం వైపు ముందుకు అడుగులు వేస్తానని అన్నారు. నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

## గుడిబండ గ్రామపంచాయతీ ఉప సర్పంచిగా జయసింహారెడ్డి ఏకగ్రీవం

క్రైం కౌంటర్ న్యూస్, కోదాడ, గుడిబండ. డిసెంబర్ 15 ( గురునాథం జిల్లా బ్యూరో ) సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గా రెండో వార్డ్ లో గెలుపొందిన ఇర్ల జయసింహారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో అధికారుల సమక్షంలో వార్డు నెంబర్లు జయ సింహారెడ్డిని ఉప సర్పంచ్ గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గుడిబండ గ్రామం పంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన మందుల నాగయ్య కోదాడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇర్ల నర్సింహారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గుడిబండ గ్రామపంచాయతీ నూతనంగా ఉప సర్పంచ్ గా ఎన్నికైన జయసింహా రెడ్డి మాట్లాడుతూ, గ్రామ సర్పంచ్ తో మరియు పాలకవర్గంతో కలిసి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పాలకవర్గంతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కోదాడ శాసనసభ్యురాలు నలమాధ ఉత్తమ్ పద్మావతి రెడ్డి వద్ద గ్రామాభివృద్ధికి నిధులు తీసుకువచ్చేందుకు అందరితో కలిసి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఎండి రఫీ, వంక వెంకట్ రెడ్డి, కుకడపు కాజా, పులి వంశీ, భూక్య సక్రు, పులి రాజారావు, సోంపంగు శ్రీను, పులి శ్రీను, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.





## తన వంటి చేతితో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల నాగయ్యని గెలిపించిన వరప్రసాదరెడ్డి.



అందుకు సహకరించిన పెద్దబ్బాయి,చిన్నబ్బాయి. మరియు తదితర నాయకులు. క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, గుడిబండ. డిసెంబర్ 15 ( గురునాథం జిల్లా బ్యూరో) సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండల పరిధిలోగల గుడిబండ గ్రామంలో గత ఆదివారం రెండో విడత గ్రామపంచాయతీ పోరులో కనీ, విని, రీతిగా ఎప్పుడు ఊహించిన విధముగా తెలంగాణ రాష్ట్రంలో కోదాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి ని సైతం లెక్క చేయక వారు పులి వెంకటేశ్వర్లు అనే అభ్యర్థిని ఆమోదించి బలపరిచి వారు ఇష్టానుసారముగా అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బలపరిచి ప్రకటించి ఎన్నికల బరిలో దించగా, ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవలు చేస్తూ పార్టీలోనే దినదిన అభివృద్ధి చెందుతూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష స్థాయికి ఎదిగి నిరంతరం పార్టీకి పనిచేస్తున్న వర ప్రసాద్ రెడ్డి మండలంలో పెద్దాయనగా పేరుపొంది, చివరకు ఆయనను ఆలోచించకుండా అధిష్టానం వేరే అభ్యర్థిని ప్రకటించడం వారు జీర్ణించుకోలేక ఒక బడుగు బలహీన వర్గాల సామాజిక వర్గం నుంచి నిరంతరం కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తూ ఒకసారి ఎలక్షన్లో ఓడిపోయి, దిగులు చెందకుండా నిరంతరం పార్టీకి కష్టపడుతూ పార్టీని నిలబెట్టుకుంటూ కష్టపడినా వ్యక్తిని గుర్తించలేదని, బాధతో, ఆ బాధను భరిస్తూ, మనోధైర్యంతో వరప్రసాద్ రెడ్డి తాను మొండి ధైర్యంతో కొంతమంది ముఖ్యమైన కాంగ్రెస్ నాయకులు వెంటబెట్టుకొని, ఎన్ని వడదొడుకులు ఎదురైన ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా, కొన్ని పరిస్థితులు అనుకూలించకపోయినా, అన్ని పరిస్థితులను తట్టుకొని తాను బాగా ఆలోచించి నిర్ణయం తీసుకొని ఒక దళిత బిడ్డ అయినా మందుల నాగయ్యను అభ్యర్థిగా ప్రకటించి, ఆమోదించి, ఎన్నికల బరిలో దించి, ఆ అభ్యర్థిని గెలిపించుటలో హోరాహోరీ పోరాటం చేసి, రాత్రింబవళ్లు కష్టపడి, వారు ఇచ్చిన మాటను నిలబెట్టుకొని, అధిష్టానం నిర్ణయించిన ప్రత్యర్థి అభ్యర్థిపై భారీ మెజార్టీతో గెలిపించి తన సత్తాను చాటుకున్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాదరెడ్డి, మరియు తాను వెన్నంటున్న నాయకులు. ఈ సందర్భంగా వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, ఇప్పటికైనా అధిష్టానం ఆలోచించి ఎవరు పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలు, ఎవరు అనేది సుదీర్ఘ ఆలోచన చేసి పార్టీ కోసం కష్టపడే నాయకులను గుర్తించవలసినదిగా ఆయన అధిష్టానాన్ని విజ్ఞప్తి చేశారు.

## నకరికంటి బాబు మృతి బాధాకరం. కుటుంబానికి 10, వేల రూపాయల ఆర్థిక సాయం.

బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు మల్లెబోయిన అంజి యాదవ్.క్రైం కౌంటర్ న్యూస్ అనంతగిరి, డిసెంబర్ 15 ( గురునాథం జిల్లా బ్యూరో ) నకరికంటి బాబు మృతి బాధాకరం సోమవారం అనంతగిరి మండలంలోని మృతుని కుటుంబానికి బిజెపి రాష్ట్ర నాయకులు మల్లెబోయిన అంజి యాదవ్ ఆదేశానుసారం ఆయన సోదరుడైన బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెబోయిన వెంకటేష్ బాబు మృతుని యొక్క కుటుంబాన్ని పరామర్శించి 10,వేల రూపాయలను వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి పరామర్శించి అండగా ఉంటానని సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నకరికంటి సుందర్రావు, ఎల్లయ్య, మారుతి కొండయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల గెలుపుతో ప్రారంభమైన సేవా అధ్యాయం

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా డిసెంబర్ 15 (క్రైం కౌంటర్)
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని హుడ్కిలి గ్రామంలో స్థానిక ఎన్నికలు ఘనంగా ముగిసాయి. స్వతంత్ర అభ్యర్థి శేవంతా బాయి – శంకర్ రాంటెంకి ఘన విజయంతో హుడ్కిలి ప్రజల విశ్వాసాన్ని దృఢంగా నిరూపించారు.తన ప్రత్యర్థి పిప్రే శశికళ 288 ఓట్లు మాత్రమే పొందగా, శేవంతా బాయి 534 ఓట్లు సాధించి 246 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. ఈ విజయం హుడ్కిలి గ్రామ ప్రజల నమ్మకానికి, ఆశీర్వాదానికి స్పష్టమైన గుర్తుగా నిలిచింది.

### ప్రజల గెలుపుగా నిరూపితమైన విజయం

విజయం అనంతరం శేవంతా బాయి రాంటెంకి మాట్లాడుతూ ఈ విజయం నా వ్యక్తిగత విజయం కాదు, ఇది ప్రజల గెలుపు. ప్రజలు నాపై చూపిన నమ్మకంతోనే ఈ ఫలితం సాధించగలిగాం. నా బాధ్యత ప్రతి సమస్యను ముందుగా గుర్తించి, పరిష్కారం చూపించడం. ప్రజలకు అందించే సేవలో ఎల్లప్పుడూ ముందుంటాననీ “ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ప్రతి ఒక్కరి సమస్యకు పరిష్కారం చూపిస్తూ, హుడ్కిలి గ్రామాన్ని అభివృద్ధి పరచడానికి నా కట్టుబాటు నిలిపి పెట్టానని స్పష్టం చేశారు.

### గ్రామ అభివృద్ధి కోసం సంకల్పం

ప్రతి సమస్యకు పరిష్కారం: గ్రామంలోని ప్రతి సమస్యను నేరుగా పరిష్కరించడం.ప్రజలతో ప్రతీ సమస్యను ప్రత్యక్షంగా తెలుసుకుని, వెంటనే పరిష్కారం చూపించడం“ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయను.వారి ఆశీర్వాదంతోనే ఈ విజయం సాధించగలిగామని తెలిపారు.

### విజయం అనంతరం ప్రజలతో సమావేశం

విజయం అనంతరం శేవంతా బాయి గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించి, ప్రతి ఓటుకు కృతజ్ఞతలు తెలిపారు. “ప్రజల నమ్మకంతోనే గెలిచాం. గ్రామ అభివృద్ధి కోసం ప్రతి సమస్యను ముందుగా పరిష్కరిస్తూ, ప్రజలకు సేవ అందిస్తాననీ స్పష్టంగా తెలిపారు.

### ప్రతితిక్షణం సేవలో ముందుంటూ

శేవంతా బాయి ఎల్లప్పుడూ గ్రామ ప్రజల కోసం అందుబాటులో ఉంటారు. సమస్య వచ్చినప్పుడల్లా, వ్యక్తిగతంగా స్పందించి పరిష్కారం చూపడం ద్వారా, గ్రామ అభివృద్ధికి నూతన మార్గాలను సృష్టిస్తున్నారు.

### ప్రజల నమ్మకం, ఆశీర్వాదంతో ఘన విజయం

హుడ్కిలి గ్రామ ప్రజల నమ్మకం, విశ్వాసం, ఆశీర్వాదంతోనే ఈ ఘన విజయం సాధించబడింది. స్వతంత్ర అభ్యర్థిగా గెలవడం ద్వారా, శేవంతా బాయి ప్రజలకు ప్రేరణనిచ్చే నాయకత్వాన్ని ధృవీకరించారు. ప్రతి ఒక్కరి సమస్య పరిష్కారం, గ్రామ అభివృద్ధి, ప్రజల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండటం నా కట్టుబాటుగా ఉంటుందనీ తెలిపారు.

### హుడ్కిలి గ్రామం అభివృద్ధి పయనంలో

ఈ ఘన విజయం, హుడ్కిలి గ్రామ ప్రజలకు ప్రేరణనిచ్చే విధంగా నిలిచింది. గ్రామ అభివృద్ధికి, ప్రజల సమస్యలకు పరిష్కారం చూపించడానికి, శేవంతా బాయి ఎల్లప్పుడూ ముందుంటారు. స్వతంత్ర అభ్యర్థిగా ఘన విజయం సాధించడం, గ్రామ ప్రజలకు సేవ చేయడానికి స్ఫూర్తి ఇచ్చే ఘన సందర్భంగా నిలిచింది.

### భవిష్యత్తు దిశలో సంకల్పం

శేవంతా బాయి రాంటెంకి ప్రణాళికల్లో హుడ్కిలి గ్రామ అభివృద్ధి, మోడల్ గ్రామ స్థాయి పథకాలు, ప్రజల సమస్యల పరిష్కారం మొదటి ప్రాధాన్యత. ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తూ, గ్రామ ప్రజల ఆశీర్వాదంతో ముందడుగు వేస్తారని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, హుడ్కిలి గ్రామాన్ని అభివృద్ధి పరచడానికి ప్రతిక్షణం ముందుంటాననీ అన్నారు.

### ప్రజలకోసం అంకితభావంతో ముందడుగు

ప్రతీ సమస్యను ముందుగా గుర్తించి పరిష్కారం చూపించడం, గ్రామ ప్రజలకు నూతన అభివృద్ధి మార్గాలను సృష్టించడం, ప్రజల కోసం సేవ చేయడం శేవంతా బాయి ప్రధాన లక్ష్యంగా నిలిపారు. ఈ ఘన విజయం ప్రజల నమ్మకానికి, ఆశీర్వాదానికి, విశ్వాసానికి ప్రతీకగా నిలిచింది.



# కోదాడ నియోజకవర్గంలో నైతిక విజయం బిఆర్ఎస్ పార్టీదే.



- కోదాడ నియోజకవర్గంలో రెండవ విడత పంచాయతీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు.
- అధికార కాంగ్రెస్ ప్రకటించిన అభ్యర్థుల్లో మూడోంతులకు పైగా ఓటమి పాలు అయ్యారు.
- గెలిచిన వాళ్లలో మా మద్దతుతో గెలిచిన వాళ్ళే.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, డిసెంబర్ 15 ( గురునాథం జిల్లా బ్యూరో)ఎమ్మెల్యే గారు ప్రత్యక్షంగా వీడియో ద్వారా కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేయాలని వేడుకున్నా పెడచెవిన పెట్టిన ప్రజలు.కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఎంత ధయనీయంగా ఉందో ఈ ఎన్నికల్లో తేట తెల్లం అయ్యింది.అధికార పార్టీ ఎన్ని ప్రలోభాలకు, భయబ్రాంతులకు గురిచేసినా మొక్కవోణి ధైర్యంతో బరిలో నిలిచిన బిఆర్ఎస్ అభ్యర్థులకు ఉద్యమాభివందనాలు.అధికార దుర్వినియోగానికి పాల్పడిన అధికార కాంగ్రెస్ నాయకులు, వారికి తొత్తులుగా వ్యవహరించిన పోలీసు యంత్రాంగం.అధికారం కోసం అడ్డదారులు తొక్కే కొందరు శిఖండి,శఖుని పాత్రదారులు భావిలో కప్పలు మాదిరి పదవులు అనుభవించి అధికారం మారగానే పార్టీ మారి ఇక్కడ కూడా అదే పాత్రను పోషిస్తున్న కొందరు రాజకీయ సన్యాసులుగా మారారు.కోదాడ నియోజకవర్గంలో అత్యధిక శాతం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ప్రత్యక్షంగా విజయాడంఖా మోగించి కోదాడ గడ్డ బిఆర్ఎస్ అడ్డా అని మరోసారి నిరూపించారు.అరకొర గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థుల్లో అధికంగా పరోక్షంగా బిఆర్ఎస్ మద్దతుతో గెలిచిన వారే.శిఖండి,శఖుని పాత్రదారుల గ్రామాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే ప్రకటించిన అభ్యర్థులను ప్రజలు చిత్తు చిత్తుగా ఓడించారు.ప్రజావ్యతిరేక ప్రవాహంలో కాంగ్రెస్ అడ్రస్ గల్లంతు అవడం ఖాయం.అధికార పార్టీ కనుసన్నల్లో పోలీసు యంత్రాంగం పనిచేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారు. అందుకు మునగాల ఎన్నికల ఫలితమే నిదర్శనం.అడ్డగోలుగా అడ్డధారిలో అక్రమసంపాదనకు అలవాటుపడిన మండల నాయకుడిపై బిఆర్ఎస్ ఓ నిరుపేద సామాన్యుడిని అభ్యర్థిగా బరిలో దింపితే ప్రజలు సామాన్యుడికి పట్టం కడితే ఈ దౌర్భాగ్యపు కాంగ్రెస్ అండదండలతో ఫలితాన్ని నిలిపివేశారు. ప్రజాస్వామ్య వాదులు ఈ విషయమై ఆలోచన చేయాలి.ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలచేత ఎన్నుకోబడిన బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి గెలుపును కుట్రలు కుతంత్రాలతో నిలిపివేయడం సిగ్గుచేటు.అధికారం ఏ ఒక్కరి సొత్తు కాదు. దీనిపై ప్రజా క్షేత్రంలోనే కాదు ఉన్నత న్యాయస్తాణాల్లో ఉద్యమ స్ఫూర్తితో పోరాడుతాం.ఉత్తములమని గొప్పలు చెప్పుకునే ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉత్తమ్ పద్మావతి ప్రజాస్వామ్య పద్ధతిలో గెలిచిన మునగాల అభ్యర్థి విషయంలో అంత‘ పరిశీలన చేసుకోవాలి. ప్రజాక్షేత్రంలో రీకౌంటింగ్ జరిపిస్తావ లేక మునగాల పట్టణ కేంద్రంలో ప్రజా విచారణ చేస్తావా? మీ ఇష్టం, ఎమ్మెల్యే, మంత్రికి మాజీ ఎమ్మెల్యే బహిరంగ సవాల్.మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్. ఈ కార్యక్రమంలో మునగాల మండల పార్టీ అధ్యక్షులు తొగరు రమేష్, పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్, కోదాడ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శెట్టి సురేష్ నాయుడు, కర్ల సుందర్ బాబు, ఉపేందర్, మీసాల శోభా రాణి, కందిబండ సత్యనారాయణ, అభిదర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రైలులో పరిచయమైన మైనర్ బాలిక



రైలు ప్రయాణంలో ఏర్పడిన పరిచయం కారణంగా కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ మైనర్ బాలిక దారుణానికి గురైంది. స్వగ్రామానికి వెళ్తున్న బాలికకు మాయమాటలు చెప్పి.. ఫోన్ నెంబర్ తీసుకున్న నిందితుడు ఆమెను లోబరుచుకున్నాడు. ఆ తర్వాత కేపీహెచ్‌బీ కాలనీలో పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. వేధింపులు భరించలేక.. బాలిక తన పిన్ని ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించడంతో ఈ దారుణం వెలుగు చూసింది. ఈ మేరకు పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రయాణంలో కొత్త పరిచయాలు ఏర్పడడం సాధారణం. అయితే.. ప్రయాణాల సందర్భంగా ఏర్పడే ప్రతి పరిచయం సురక్షితమైనది.. మంచిదే అని చెప్పలేం. కొన్ని పరిచయాలు ఊహించని విధంగా జీవితాలను తలకిందులు చేస్తాయి. అచ్చం అలాగే.. ఒక రైలు ప్రయాణంలో ఏర్పడిన పరిచయం కారణంగా ఒక మైనర్ బాలిక జీవితం దుర్భరంగా మారింది. ఆ పరిచయం కాస్త ఆమెను ఎంత దూరం తీసుకెళ్లిందో చెప్పడానికి ఈ ఘటన నిదర్శనం. ఈ దారుణం కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.కొంత మంది రైలు ప్రయాణాల్లో ఏర్పడే పరిచయాలను అడ్డం పెట్టుకుని అమాయక బాలికలు, మహిళలను లక్ష్యంగా చేసుకుంటారు. ఈ ఘటనలో కూడా అదే జరిగింది. బాధితురాలైన మైనర్ బాలిక తన స్వగ్రామానికి వెళ్తున్న సమయంలో రైలు ప్రయాణంలో నిందితుడితో పరిచయం ఏర్పడింది. పరిచయాన్ని అవకాశంగా తీసుకున్న నిందితుడు, ఆమెకు మాయమాటలు చెప్పి నమ్మించాడు. వారి మధ్య పరిచయం పెరిగే కొద్దీ.. అతను చాకచక్యంగా ఆమె ఫోన్ నంబర్ సేకరించి, తరచూ మాట్లాడుతూ ఆమెను లోబరుచుకున్నాడు . నిందితుడు ఆ బాలికను కలిసేందుకు కేపీహెచ్‌బీ కాలనీకి వచ్చి, పలుమార్లు ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. నిందితుడి వేధింపులకు, తన జీవితంలో జరిగిన దారుణానికి తాళలేక.. బాలిక తీసుకున్న తీవ్ర నిర్ణయంతో ఈ విషయం బయటపడింది. కొద్ది రోజుల క్రితం.. బాధితురాలు తన పిన్ని ఇంటికి వెళ్లి అక్కడ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. ఇంట్లోవారు వెంటనే అప్రమత్తమై ఆమెను ఆసుపత్రికి తరలించారు. ఆ తర్వాత బాలికను ప్రశ్నించగా.. రైలులో పరిచయం అయిన వ్యక్తి చేసిన లైంగిక వేధింపుల గురించి అసలు విషయం వెల్లడించింది. కుటుంబ సభ్యులు వెంటనే పోలీసులను ఆశ్రయించారు. అక్కడి పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసుకుని.. కేసు దర్యాప్తు నిమిత్తం కేపీహెచ్‌బీ పోలీసులకు కేసును బదిలీ చేశారు.ఈ ఘటనతో రైలు ప్రయాణంలో ఏర్పడే అపరిచిత వ్యక్తుల పరిచయాల విషయంలో యువతులు, బాలికలు ఎంత అప్రమత్తంగా ఉండాలో మరోసారి స్పష్టమైంది. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు ప్రయాణ భద్రత , వ్యక్తిగత భద్రత గురించి అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకతను ఈ దారుణం తెలియజేస్తుంది.

# బాలు విగ్రహావిష్కరణ



హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహం ఏర్పాటుపై తెలంగాణ వాదుల నుంచి వ్యతిరేకత వచ్చిన సంగతి తెలిసిందే. అయితే సోమవారం (డిసెంబర్ 15) విగ్రహావిష్కరణ ఉన్నందున నిరసన తెలియజేస్తామని తెలంగాణ ఉద్యమకారులు చెప్పిన నేపథ్యంలో.. పోలీసులు వారిని హౌస్ అరెస్ట్ చేశారు. పటిష్ట బందోబస్తు మధ్య ముఖ్యమంత్రికి బదులు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఈ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ వివాదంపై బాలు చెల్లెలు ఎస్పీ శైలజ స్పందించారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ప్రముఖ గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహం ఆవిష్కరణపై వివాదం నెలకొన్న సంగతి తెలిసందే. ఆయన విగ్రహం పెట్టడాన్ని తెలంగాణ వాదులు వ్యతిరేకిస్తున్నారు. సోమవారం ఆయన విగ్రహం ఆవిష్కరణ నేపథ్యంలో నిరసన తెలిపేందుకు తెలంగాణ వాదులు సిద్ధమయ్యారు. దీంతో వారిని పోలీసులు హౌస్ అరెస్టు చేసినట్లు సమాచారం. అంతేకాకుండా కార్యక్రమానికి ఎలాంటి అవాంతరాలు కలగకుండా రవీంద్ర భారతితో పాటు.. పరిసర ప్రాంతాల్లో భారీగా పోలీసులు మోహరించారు. అయితే షెడ్యూల్ ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించాల్సి ఉన్నా.. ఆయన ఢిల్లీకి వెళ్లడంతో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు చేతుల మీదుగా సోమవారం.. ఎస్పీ బాలు విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఎస్పీ బాలసుబ్రమణ్యం విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ఎస్పీబాలు విగ్రహావిష్కరణ సందర్భంగా వివాదంపై ఆయన చెల్లి, ప్రముఖ గాయని ఎస్పీ శైలజ స్పందించారు. ఎస్పీ బాలు గాయకులందరికీ స్ఫూర్తిదాయకం అని అన్న శైలజ.. ఒక అన్నయ్యగా తనకు కూడా ఓ కొత్త మార్గాన్ని ఇచ్చారని చెప్పారు. బాలసుబ్రమణ్యం కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడం అదృష్టంగా భావిస్తున్నానని వెల్లడించారు. బాలు బతికి ఉన్నపుడే.. ఘంటసాల విగ్రహం పక్కన తన విగ్రహవం పెట్టాలని చెప్పినట్లు గుర్తుచేశారు. ఈ క్రమంలో అన్నయ్య విగ్రహం గురించి నిరసనలు తనకు తెలియదని.. విగ్రహ ఏర్పాటులో తన ప్రమేయం ఏమీ లేదని, మొత్తం సంగీతం బృందం కమిటీ చూసుకుందన్నారు. అంతేకాకుండా బాలు గురించి తెలియని వారంటూ ఎవరూ ఉండరన్నారు. కాగా, కొన్ని రోజుల క్రితం ఎస్పీ బాలు విగ్రహం ఆవిష్కరణ విషయంపై రవీంద్ర భారతి వద్దకు వచ్చారు బాలు బావమరిది, నటుడు శుభలేఖ సుధాకర్. ఈ సమయంలో ఆయనతో ఉద్యమకారుడు పృధ్వీరాజ్‌తో పాటు మరికొంతమంది వాగ్వాదానికి దిగారు. తెలంగాణలో బాలసుబ్రహ్మణ్యం విగ్రహం పెట్టడానికి వీలు లేదంటూ హెచ్చరించారు. దీంతో పోలీసులు జోక్యం చేసుకుని పృధ్వీరాజ్‌తో పాటు మరికొందరు తెలంగాణ ఉద్యమ కారులను అక్కడ నుంచి పంపించారు. కాగా, తెలంగాణ రాష్ట్ర గీతాన్ని పాడటానికి నిరాకరించారని.. అందుకే ఎస్పీ బాలు విగ్రహాన్ని ఎట్టిపరిస్థితిల్లోనూ ఏర్పాటు చేయొద్దంటూ తెలంగాణ వాదులు డిమాండ్ చేశారు. తెలంగాణ నుంచి కళాకారులు చాలా మంది ఉన్నారని, వారి విగ్రహాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ విషయంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కూడా తెలంగాణ ఉద్యమకారులకు మద్దతు తెలిపారు. బాలు విగ్రహం రవీంద్ర భారతి వద్ద పెట్టడం సరికాదన్నారు. విగ్రహం పెట్టడానికి వేరే స్థలం చూసుకోవాలని చెప్పారు.

# ఫైనల్ చేసేది వారే..

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, 2029 ఎన్నికల్లో తాము పోటీ చేస్తామని.. పార్టీకి మాత్రం ప్రజలు సూచించిన పేరును మాత్రమే పెడతామన్నారు. ‘ఆస్క్ కవిత‘ ఇంటరాక్షన్‌లో పాల్గొన్న ఆమె, యువతకు ఉద్యోగాలు కల్పించడమే తన ప్రథమ ప్రాధాన్యమన్నారు. కాంగ్రెస్ పాలన హామీలను నెరవేర్చడంలో ‘అట్టర్ ఫ్లాప్‘ అయ్యిందని.. ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు ఆత్మహత్యలు, సింగరేణి నిర్లక్ష్యంపై ప్రభుత్వంపై పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. వ్యక్తిగత అంశాల్లో, తాను చిరంజీవి అభిమానిని అని తెలిపారు. తెలంగాణ రాజకీయాల్లో రాబోయే కాలంలో కీలక పరిణామాలు చోటు చేసుకోబోతున్నాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంకేతాలు ఇచ్చారు. సామాజిక తెలంగాణను తమ ప్రధాన లక్ష్యంగా ప్రకటించిన ఆమె.. 2029 సార్వత్రిక ఎన్నికల్లో తాము పోటీలో ఉంటామని స్పష్టం చేశారు. సోమవారం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ‘ఎక్స్‘ (గతంలో ట్విట్టర్) వేదికగా ‘ఆస్క్ కవిత’ హ్యాష్‌ట్యాగ్‌పై నెటిజన్లు అడిగిన ప్రశ్నలకు ఆమె నిశితంగా సమాధానాలు ఇచ్చారు.కొత్త పార్టీ స్థాపనపై అడిగిన ప్రశ్నకు కవిత ఆసక్తికరమైన సమాధానం ఇచ్చారు. 2029 ఎన్నికల్లో పోటీ చేస్తామని స్పష్టం చేసిన ఆమె.. పార్టీ పేరును ప్రజలు సూచించిన దానినే పెడతామన్నారు. యువత, మహిళలకు రాజకీయ అవకాశాలు కల్పించేందుకు జాగృతి కృషి చేస్తుందన్నారు. యువత తమకు నచ్చిన రంగాల్లో అవకాశాలు పొందాలని.. అందుకు వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఉద్యోగాలు, స్కిల్, భద్రత ఈ మూడింటిలో దేనికి ప్రాధాన్యం ఇస్తారని ప్రశ్నించగా.. యువతకు ఉద్యోగాలు కల్పించడమే తన ప్రథమ ప్రాధాన్యమని కవిత తేల్చిచెప్పారు. జాగృతిని బలంగా తయారు చేసి, త్వరలోనే మెంబర్‌షిప్ డ్రైవ్ ప్రారంభిస్తామని చెప్పారు. ప్రస్తుతం తెలంగాణలో కొనసాగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై కవిత తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ‘అట్టర్ ఫ్లాప్‘ అయ్యిందని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో లక్షలాది మంది విద్యార్థులు చదువులకు దూరం కావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రైతుల ఆత్మహత్యలు చాలా బాధాకరమని అన్నారు.






# సూర్యకి గవాస్కర్ స్వీట్ వార్నింగ్



టీమిండియా టీ 20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఫామ్ పై ఆందోళన నెలకొంది. దక్షిణాఫ్రికాతో సిరీస్‌లో నిరాశాజనక ప్రదర్శనతో టీ20 వరల్డ్ కప్ ముందు అభిమానులను, మేనేజ్‌మెంట్‌ను టెన్షన్‌కు గురిచేస్తున్నాడు. సునీల్ గవాస్కర్ సూర్య షాట్ ఎంపికపై సూచనలు ఇవ్వగా, సూర్య తాను ఫామ్‌లోనే ఉన్నానని, పరుగులు రావట్లేదని స్పష్టం చేశాడు. గత 21 ఇన్నింగ్స్‌లలో పెద్ద స్కోర్లు లేకపోవడం చర్చనీయాంశమైంది. చివరిసారిగా పాకిస్తాన్‌పై చేసిన 47 రన్సే సూర్య బెస్ట్ స్కోర్. మిస్టర్ 360గా పేరొందిన టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కొద్దిరోజులుగా ఫామ్ కోల్పోయి సతమతమవుతున్నాడు. మరికొద్ది రోజుల్లో టీ20 వరల్డ్ కప్ ఉండటంతో సూర్యకుమార్ యాదవ్ బ్యాటింగ్ టీమిండియా ఫ్యాన్స్‌తో పాటు మేనేజ్‌మెంట్‌ను కూడా టెన్షన్ పెడుతోంది. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న టీ20 సిరీస్‌లో కూడా అట్టర్ ఫ్లాప్ అవుతున్నాడు. ధర్మశాల మ్యాచ్‌లో 12 పరుగులకే అవుటవ్వడంతో లెజెండ్రీ బ్యాటర్ సునీల్ గవాస్కర్ స్వీట్ వార్నింగ్ ఇచ్చేశాడు. భారత్ ధర్మశాల మ్యాచ్‌ను 7 వికెట్ల తేడాతో గెలిచినా, సూర్యకుమార్ నిరాశాజనక ప్రదర్శనపై అభిమానులు, నిపుణుల్లో చర్చ జోరందుకుంది. సూర్యకు సాధారణంగా ముఖ్యంగా పిక్ అప్ షాట్ ఈసారి కూడా అతని వికెట్‌కు కారణమైంది. ఫైన్ లెగ్ మీదుగా బంతిని కొట్టే ప్రయత్నంలో, లుంగీ ఎంగిడి బౌలింగ్‌లో ఒట్నీల్ బార్ట్‌మన్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. సూర్యకుమార్ షాట్ ఎంపికపై లెజెండ్రీ క్రికెటర్ సునీల్ గవాస్కర్ తీవ్రంగా స్పందించాడు. ప్రస్తుతం ఫామ్‌లో లేని సమయంలో ఆ పిక్ అప్ షాట్‌ను వాడకపోవడమే మంచిదని సూచించాడు. “ఈ షాట్ సూర్యకు ఎన్నోసార్లు ఫలితాలు ఇచ్చింది. కానీ ఇప్పుడు ఫామ్ లేని సమయంలో బంతి గాల్లోకి వెళ్తోంది కానీ బౌండరీ దాటడం లేదు. కాబట్టి కొద్దిరోజులు ఆ షాట్‌ను కోల్డ్ స్టోరేజ్‌లో పెట్టడం మంచిది” అని అన్నాడు. “భారత్‌కు సూర్యకుమార్ యాదవ్ నుంచి 12 పరుగులు కాదు.. మ్యాచ్ గెలిపించే ఇన్నింగ్స్ కావాలి” అని సునీల్ గవాస్కర్ కామెంట్రీలో చెప్పాడు. అయితే మ్యాచ్ అయిన తర్వాత తన ఫామ్‌పై వస్తున్న విమర్శలపై సూర్య స్పందించాడు. తాను ఫామ్ కోల్పోలేదని, ఫామ్‌లోనే ఉన్నానని.. కానీ రన్స్ మాత్రమే రావడం లేదంటూ క్లారిటీ ఇచ్చాడు.మూడో టీ20లో సూర్య 11 బంతుల్లో కేవలం 12 పరుగులు మాత్రమే చేసి అవుటయ్యాడు. గత 21 ఇన్నింగ్స్‌లో స్కై ఒక్కటిరెండు మినహా పెద్ద స్కోర్లు చేయలేకపోయాడు. అక్టోబర్‌లో బంగ్లాదేశ్‌పై చేసిన 75, ఆసియా కప్‌లో పాకిస్తాన్‌పై చేసిన 47 మాత్రమే ఇటీవల కాలంలో సూర్య బెస్ట్ ఇన్నింగ్స్‌లుగా నిలిచాయి.

# కుర్రాళ్లూ వదల్లేదు



అండర్ 19 ఆసియాకప్ 2025లో యువ భారత జట్టు.. దాయాది పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో పాక్ ముందు 241 పరుగుల లక్ష్యం నిలిపిన టీమిండియా.. ఆ జట్టును 150 పరుగులకే కుప్పకూల్చింది. దీంతో ఈ టోర్నీలో వరుసగా రెండో విజయాన్ని సాధించింది. కాగా పురుషుల సీనియర్ జట్టు సైతం ఆసియాకప్ 2025లో పాకిస్థాన్ క్రికెట్ జట్టును మూడు మ్యాచ్‌లలో ఓడించడం గమనార్హం. టోర్నీ ఏదైనా.. క్రికెట్‌లో పాకిస్థాన్‌పై భారత్ ఆధిపత్యం కొనసాగుతోంది. పురుషుల సీనియర్ జట్టు.. ఐసీసీ ట్రోఫీలతో పాటు.. ఆసియాకప్‌లోనూ ఆ జట్టుపై విజయాలు సాధిస్తోంది. ఆసియాకప్ 2025లోనూ మూడు సార్లు ఓడించి.. టైటిల్ ముద్దాడింది. తాజాగా ఇదే జోరును భారత పురుషుల అండర్ 19 జట్టు సైతం కొనసాగిస్తోంది. ప్రస్తుతం అండర్ 19 ఆసియాకప్ 2025 టోర్నీ జరుగుతోంది. ఇందులో భాగంగా ఆదివారం భారత్, పాక్ తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో టీమిండియా 90 రన్స్ తేడాతో విక్టరీ నమోదు చేసింది. దుబాయ్ వేదికగా ఈ మ్యాచ్ జరిగింది. ఈ టోర్నీ వన్డే ఫార్మాట్‌లో జరగ్గా.. తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా 46.1 ఓవర్లలో 240 పరుగులకు ఆలౌట్ అయింది. భారత బ్యాటర్లలో భారత బ్యాటర్లలో ఆరోన్ జార్జ్ (85) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. కనిష్క్ చౌహాన్ (46), ఆయుశ్ మాత్రే (38) రాణించారు. ఈ మ్యాచ్‌లో భారత చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీ (5) విఫలమయ్యాడు. అనంతరం 241 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్థాన్‌కు.. భారత బౌలర్లు చుక్కలు చూపించారు. భారత బౌలర్ల దెబ్బకు ఆ జట్టు టాప్ ఆర్డర్ కకావికలం అయింది. కేవలం 30 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి.. ఓటమిని ఖరారు చేసుకుంది. చివర్లో హుజైఫా అహ్సాన్ (83 బంతుల్లో 70 రన్స్) ఒంటరి పోరాటం చేశాడు. అతడి పోరాటం ఓటమి అంతరాన్ని మాత్రమే తగ్గించింది తప్ప.. ఓటమిని కాదు. చివరకు పాక్.. 41.2 ఓవర్లలో 150 పరుగులకు ఆలౌట్ అయింది. భారత బౌలర్లలో దీపేష్ దేవేంద్రన్, కన్షిక్ చౌహన్ తలా మూడు వికెట్లతో పాక్ పతనాన్ని శాసించారు. వీరితో పాటు కిషాన్ కుమార్ రెండు వికెట్లు తీశాడు. పేసర్ దీపేష్ పవర్‌ప్లేలోనే మూడు వికెట్లు పడగొట్టడం గమనార్హం. మొత్తంగా పాక్ బ్యాటర్లలో కేవలం ముగ్గురు మాత్రమే డబుల్ డిజిట్ స్కోర్లు చేశారు.కాగా ఈ ఏడాది జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్‌ను.. భారత్ చాలా సార్లు ఓడించింది. ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో ఓసారి, పురుషుల ఆసియాకప్ 2025లో మూడు సార్లు ఓటమి రుచి చూపించింది. మహిళల వన్డే ప్రపంచకప్ 2025లోనూ ఆ జట్టును చిత్తు చేసింది.

# పాక్ ప్రీమియర్ బౌలర్ ఫ్లాప్ షో



బిగ్ బాష్ లీగ్‌లో పాకిస్తాన్ ఫాస్ట్ బౌలర్ షాహీన్ షా అఫ్రిది అరంగేట్రం ఘోరంగా విఫలమైంది. ఒకే ఓవర్‌లో రెండు వెయిస్ట్ హైట్ బీమర్లు వేయడంతో అంపైర్ అతడిని బౌలింగ్ నుంచి తప్పించాడు. 2.4 ఓవర్లలో 43 పరుగులు ఇచ్చి తీవ్రంగా నిరాశపరిచాడు. ప్రత్యర్థి జట్టులో మొహమ్మద్ రిజ్వాన్ కూడా విఫలమయ్యాడు. బిగ్ బాష్ లీగ్‌లో అడుగుపెట్టిన షాహీన్ షా అఫ్రిది, మొహమ్మద్ రిజ్వాన్‌తో పాటు బాబర్ ఆజామ్ కూడా విఫలమవ్వడం శోచనీయం. పాకిస్తాన్ ప్రీమియర్ ఫాస్ట్ బౌలర్ షాహీన్ షా అఫ్రిది బిగ్ బాష్ లీగ్ (బీబీఎల్) డెబ్యూ మ్యాచ్ పూర్తిగా ఫ్లాప్ షో అయింది. జీలాంగ్ వేదికగా జరిగిన మెల్‌బోర్న్ రెనిగేడ్స్ - బ్రిస్బేన్ హీట్ మ్యాచ్‌లో షాహీన్ అఫ్రిది ఓవర్ వేస్తుండగానే అంపైర్ మధ్యలోనే ఆపించి, మరో బౌలర్‌తో బౌలింగ్ చేయించాడు. దాంతో డెబ్యూ మ్యాచ్‌లోనే పాక్ పేసర్‌కి ఘోర అవమానం జరిగినట్టయింది. బ్రిస్బేన్ హీట్ తరఫున ఆడిన షాహీన్ ఒకే ఓవర్‌లో రెండు వెయిస్ట్ హైట్ బీమర్లు వేయడంతో అంపైర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. 25 ఏళ్ల ఎడమచేతి పేసర్ తన 2.4 ఓవర్ల స్పెల్‌లో 43 పరుగులు ఇచ్చి తీవ్రంగా విఫలమయ్యాడు. దీంతో అతడి బీబీఎల్ డెబ్యూ హారర్ షోగా మారింది. మెల్‌బోర్న్ రెనిగేడ్స్ ఇన్నింగ్స్ 18వ ఓవర్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఓవర్ మూడో బంతిగా వేయాల్సిన డెలివరీ వెయిస్ట్-హైట్ నోబాల్‌గా మారింది. ఆ బంతిపై టిమ్ సైఫర్ట్ రెండు పరుగులు సాధించి తన సెంచరీని పూర్తి చేశాడు. తర్వాత అదే ఓవర్‌లో ఐదో బంతిగా మరో వెయిస్ట్-హైట్ ఫుల్‌టాస్ వేయడంతో అంపైర్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. బంతి వికెట్‌కీపర్ జిమ్మీ పియర్సన్‌ను కూడా దాటడంతో బ్యాటర్లు మరో రెండు పరుగులు సాధించారు. దాంతో షాహీన్ వెంటనే క్షమాపణ చెప్పినా, ఆన్ ఫీల్డ్ అంపైర్ బ్రిస్బేన్ హీట్ కెప్టెన్ నాథన్ మెక్‌స్వీనీతో చర్చించి షాహీన్‌ను బౌలింగ్ నుంచి తప్పించాడు. దాంతో ఆ రెండు బంతులు కెప్టెన్ మెక్‌స్వీనీనే బౌలింగ్ చేశాడు. షాహీన్ విఫల ప్రదర్శన రెనిగేడ్స్‌కు కలిసి వచ్చింది. దాంతో నిర్ణీత 20 ఓవర్లలో మెల్‌బోర్న్ జట్టు 5 వికెట్ల నష్టానికి 212 భారీ స్కోరు నమోదు చేసింది. షాహీన్ తొలి ఓవర్‌లోనే 9 పరుగులు ఇచ్చాడు. టిమ్ సైఫర్ట్ రెండు ఫోర్లు బాదాడు. 13వ ఓవర్‌లో తిరిగి వచ్చిన షాహీన్, మరోసారి భారీగా పరుగులు ఇచ్చి ఒక సిక్స్, రెండు ఫోర్లు సమర్పించుకున్నాడు. ఆ ఓవర్‌లోనే 19 పరుగులు వచ్చాయి.ఈ మ్యాచ్‌లో మరో ఆసక్తికర అంశం ఏమిటంటే.. షాహీన్‌కు అపోజిట్ టీమ్‌లో మొహమ్మద్ రిజ్వాన్ ఉన్నాడు. మెల్‌బోర్న్ రెనిగేడ్స్ తరఫున ఆడిన రిజ్వాన్ 10 బంతుల్లో కేవలం 4 పరుగులే చేసి పాట్రిక్ డూలీ బౌలింగ్‌లో ఔటయ్యాడు. ఇటీవలే బీబీఎల్‌లో అరంగేట్రం చేసిన బాబర్ ఆజం కూడా విఫలమయ్యాడు. పెర్త్ స్కార్చర్స్‌తో మ్యాచ్‌లో సిడ్నీ సిక్సర్స్ తరఫున ఆడిన బాబర్, 5 బంతుల్లో కేవలం 2 పరుగులకే అవుటయ్యాడు.

# ‘లైఫ్‌లో అన్నీ ముందే డిజైన్ చేశా.. అదే నా సక్సెస్ మంత్రా‘




టీమిండియా మాజీ క్రికెటర్ శిఖర్ ధావన్ తన ఆత్మకథ ‘ది వన్‘ను ఆవిష్కరించారు. తన విజయాల వెనుక ‘మానిఫెస్టేషన్ పవర్‘ ఉందని, లక్ష్యాలను ఊహించుకోవడమే తన ప్రయాణానికి పునాది అని ధావన్ తెలిపారు. ఈ పుస్తకంలోని సూత్రాలే తన ది వన్ గ్రూప్, ఫౌండేషన్ లక్ష్యాలకు బలం అని, యువతకు ప్రేరణ ఇవ్వడమే తన ఆశ అని ఆయన పేర్కొన్నారు. శిఖర్ ధావన్ ఫౌండేషన్ ద్వారా విద్య, సామాజిక అభివృద్ధి రంగాల్లో చేస్తున్న సేవలు కూడా తన సామాజిక బాధ్యతకు ప్రతీకలని తెలిపారు. టీమిండియా మాజీ క్రికెటర్, గబ్బర్ శిఖర్ ధావన్ తన ఆత్మకథ ‘ ది వన్ ‘ను ఆవిష్కరించాడు. తన జీవితాన్ని మలచిన ఆలోచనా విధానం, విజయాల వెనుక ఉన్న మానసిక బలం గురించి ధావన్ ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు. తన కెరీర్‌లో సాధించిన ప్రతి మైలురాయి వెనుక ‘మానిఫెస్టేషన్ పవర్’ ఉందని శిఖర్ ధావన్ వెల్లడించాడు. చిన్న వయసులోనే తన లక్ష్యాలను రాసుకుని, వాటిని ఊహించుకుంటూ ముందుకు సాగడం తనను ఈ స్థాయికి తీసుకొచ్చిందని రివీల్ చేశాడు.“నా విజయాలు యాదృచ్ఛికంగా జరగలేదు. అన్నీ ముందే డిజైన్ చేసినవే. లక్ష్యాలను రాసుకోవడం, వాటిని మనసులో బలంగా నాటుకోవడమే నా ప్రయాణానికి పునాది” అని ధావన్ పేర్కొన్నాడు. ‘ది వన్’ పుస్తకంలో పొందుపరిచిన సూత్రాలే తన వ్యాపార సంస్థ ది వన్ గ్రూప్ లక్ష్యాలకు బలమని ధావన్ వివరించాడు. ఈ సంస్థ యువ క్రీడాకారుల అభివృద్ధి, గ్రామీణ స్థాయి నుంచి అవకాశాల కల్పన, భారత క్రీడా రంగంలో దీర్ఘకాలిక వ్యవస్థ నిర్మాణంపై దృష్టి పెడుతోందని చెప్పాడు. అదేవిధంగా శిఖర్ ధావన్ ఫౌండేషన్ ద్వారా విద్య, సామాజిక అభివృద్ధి రంగాల్లో చేస్తున్న సేవలు కూడా తన సామాజిక బాధ్యతకు ప్రతీకలని తెలిపారు. ఈ సందర్భంగా శిఖర్ ధావన్ మాట్లాడుతూ “నా కెరీర్‌లో సాధించిన ప్రతిదీ ఎలా అయితే నేను ముందే ఊహించుకున్నానో, అదే విధంగా ఈ పుస్తకం కూడా ఒక లక్ష్యంతోనే రాశాను. ‘ది వన్’ నా జీవితాన్ని మలిచిన ఆలోచనా విధానానికి ప్రతిబింబం. ఇది రేపటి ఛాంపియన్లకు ప్రేరణ ఇవ్వాలి అనేదే నా ఆశ. యువత తమలోని శక్తిని నమ్మి, ఎదుగుదలపై కట్టుబాటుతో ముందుకు సాగితే, అదే నాకు కావాల్సిన నిజమైన విజయం” అని అన్నాడు. భారత క్రీడారంగం కీలక దశలోకి అడుగుపెడుతోందని ధావన్ అభిప్రాయపడ్డాడు. సరైన మానసిక ధోరణి, అవకాశాలు, సంస్థాగత మద్దతు కలిస్తే రాబోయే తరం ఆటగాళ్లు ప్రపంచ స్థాయిలో సత్తా చాటుతారని విశ్వాసం వ్యక్తం చేశాడు.ది వన్ గ్రూప్ సీఈఓ అన్షిత గుప్తా మాట్లాడుతూ తక్షణ ఫలితాలకన్నా దీర్ఘకాలిక మార్గాల నిర్మాణంపైనే తమ దృష్టి ఉందన్నారు. “క్రీడలు, విద్య కలిసి యువతకు నిజమైన అవకాశాలు కల్పిస్తాయి. శిఖర్ ధావన్ విలువలే మా దిశను నిర్దేశిస్తున్నాయి. వాటిని స్థిరమైన, విస్తృత వేదికలుగా మార్చడమే మా బాధ్యత,” అని ఆమె తెలిపారు.

# ఒకే ఫ్రేమ్‌లో ఇద్దరు గోట్స్..




ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ ‘గోట్ టూర్ ఇండియా 2025‘లో భాగంగా ముంబైలో క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్‌ను కలిశారు. సచిన్ తన వరల్డ్‌కప్ విజేత జెర్సీని మెస్సీకి అందించగా, మెస్సీ 2026 వరల్డ్‌కప్ ఫుట్‌బాల్‌ను బహుమతిగా ఇచ్చారు. మెస్సీ వాంఖడేలో అభిమానులను అలరించి, ‘మహాఉదేవా‘ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. కోల్‌కతా, హైదరాబాద్ తర్వాత ముంబై పర్యటన విజయవంతమైంది. ఇక మెస్సీ తన పర్యటనలో భాగంగా ఆఖరి రోజు ఢిల్లీలో సందడి చేయనున్నాడు. ఒకరేమో క్రికెట్ గాడ్, మరొకరు ఫుట్‌బాల్ దిగ్గజం.. క్రీడలు వేరు, దేశాలు వేరైనా, ఒకే స్థాయి గొప్పతనం వారిది. వరల్డ్‌కప్ విజేతలు, నెంబర్ 10 జెర్సీకి ప్రాణం పోసిన ఇద్దరు గోట్‌లు ఒకే వేదికపై కలుసుకోవడం క్రీడాభిమానులకు అదో మరపురాని క్షణం. ది గ్రేట్ సచిన్ టెండూల్కర్ , లియోనెల్ మెస్సీని ఒకే ఫ్రేమ్‌లో కలిసి చూడటంతో వాంఖడే స్టేడియం ఆనందోత్సాహాలతో ఉప్పొంగింది. గోట్ టూర్ ఇండియా 2025లో భాగంగా లియోనెల్ మెస్సీ నిన్న ముంబైకి చేరుకున్నాడు. మెస్సీని చూసేందుకు సచిన్ టెండూల్కర్ వాంఖడేకి చేరుకుని, తన జెర్సీని మెస్సీకి అందించాడు. 2011 వన్డే వరల్డ్‌కప్ విజయంలో భారత జట్టు ధరించిన జెర్సీ కావడంతో చాలా స్పెషల్ మూమెంట్ అయింది. మెస్సీ కూడా ఆ జెర్సీని ఎంతో గౌరవంగా స్వీకరించాడు. సచిన్ నుంచి జెర్సీ అందుకున్న తర్వాత 2026 ఫీఫా వరల్డ్‌కప్ ఫుట్‌బాల్‌ను అందించాడు. వాంఖడేలో మెస్సీ అభిమానులను పూర్తిగా మంత్రముగ్ధులను చేశాడు. స్టాండ్స్‌లోకి ఫుట్‌బాల్‌లను విసిరి, గ్యాలరీల్లో ఉన్న అభిమానులను కూడా ఆనందపరిచాడు. ప్రదర్శన మ్యాచ్‌లో పెనాల్టీ గోల్ సాధించాడు. లూయిస్ సువారెజ్, రోడ్రిగో డి పాల్‌తో కలిసి యువతులతో రోండో ఆడుతూ నవ్వులు పూయించాడు. మహారాష్ట్ర నుంచి వచ్చిన యువ ఫుట్‌బాల్ క్రీడాకారులు సర్టిఫికెట్లు అందుకున్నారు. జీవితంలో ఒక్కసారైనా మెస్సీని కలవాలి అన్న కోరిక వారికి తీరిపోయింది. మెస్సీ ‘మహాఉదేవా’ ప్రాజెక్ట్‌ను కూడా ప్రారంభించాడు. ఫీఫా గుర్తింపు పొందిన అకాడమీల్లో యువ ఫుట్‌బాల్ ప్రతిభను గుర్తించి తీర్చిదిద్దే లక్ష్యంతో మహారాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రాజెక్ట్‌కు ఇది కీలక ఆరంభం. మెస్సీ గోట్ టూర్ ఇండియా 2025 కోల్‌కతాతో ప్రారంభమైంది. మెస్సీ కోల్‌కతాకు వచ్చిన సందర్భంగా అక్కడ ఆయన విగ్రహాన్ని కూడా ఆవిష్కరించారు. అయితే, కోల్‌కతా ఈవెంట్ పెద్దగా సక్సెస్ కాలేదు. మెస్సీ అలా వచ్చి ఇలా వెళ్లిపోవడంతో అభిమానులు సహనం కోల్పోయి, గ్రౌండ్‌లో రచ్చ రచ్చ చేశారు. అదే రోజు రాత్రి హైదరాబాద్‌లో జరిగిన ఈవెంట్ మాత్రం సూపర్ సక్సెస్ అయింది. సీఎం రేవంత్ రెడ్డితో పాటు రాహుల్ గాంధీ కూడా స్టేడియంలో కనిపించి ప్రేక్షకులను ఉర్రూతలూగించారు.రెండో రోజు ముంబైలో మెస్సీ టూర్ ఇంకాస్త బాగా సక్సెస్ అయింది. క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్‌తో కలిసి కాసేపు సందడి చేశాడు. ముంబై అభిమానుల నుంచి కూడా మెస్సీకి సాదర స్వాగతం లభించింది. ఇవాళ చివరి రోజు పర్యటన ఢిల్లీలో సాగనుంది. ఈ ఈవెంట్‌లో ప్రధాని నరేంద్ర మోదీని మెస్సీ కలిసే అవకాశం ఉంది.




# ఇలా దొరికిపోయావ్ ఏంటి దేవిశ్రీ..




పవన్ కళ్యాణ్, హరీష్ శంకర్, దేవిశ్రీ ప్రసాద్ కాంబోలో వస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రంపై భారీ అంచనాలున్నాయి. ఇటీవల సినిమాలోని 'దేఖ్ లేంగే సాలా' పాట రిలీజ్ అయి ఫ్యాన్స్ ని విపరీతంగా ఆకట్టుకుంది. అయితే ఈ సాంగ్ కాపీ అని, డీఎస్పీ పాత పాటలను పోలి ఉందని యాంటీ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారు. దేవిశ్రీ ప్రసాద్ తన పాత ట్యూన్స్ రిపీట్ చేశారని విమర్శలు వస్తున్నా, ఈ పాట మాత్రం యూట్యూబ్ లో రికార్డులు క్రియేట్ చేస్తోంది. పవన్ కళ్యాణ్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా 'ఉస్తాద్ భగత్ సింగ్'. దీనికి రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం సమకూరుస్తున్నారు. 'గబ్బర్ సింగ్' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత వీరి ముగ్గురి కలయికలో రాబోతున్న ఈ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. దానికి తగ్గట్టుగా ఇప్పటికే రిలీజైన పవన్ ఫస్ట్ లుక్, గ్లింప్స్ విపరీతంగా ఆకట్టుకున్నాయి. ఈ క్రమంలో ఇటీవలే 'దేఖ్ లేంగే సాలా' అనే ఫస్ట్ సాంగ్ రిలీజ్ చేశారు. ఇది ఫ్యాన్స్ కు పిచ్చ పిచ్చగా నచ్చేసింది. అయితే ఈ సాంగ్ ట్యూన్ కాపీ అంటూ సోషల్ మీడియాలో యాంటీ ఫ్యాన్స్ ట్రోలింగ్ చేస్తున్నారు.పవన్ కళ్యాణ్ – శ్రీలీల కాంబోలో 'దేఖ్ లేంగే సాలా' పాటను చిత్రీకరించారు. ఇందులో పవన్ తన స్టైల్, స్వాగ్ చూపించారు. శ్రీలీలతో కలిసి డ్యాన్స్ కూడా చేశారు. అవేమీ కొత్త స్టెప్పులు కానప్పటికీ, తమ అభిమాన హీరో చాలా ఏళ్ల తర్వాత కాలు కదపడంతో ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. డీఎస్పీ కంపోజ్ చేసిన ట్యూన్ కూడా జనాల్లోకి బాగా ఎక్కేసింది. ఇప్పుడు ఎక్కడ చూసినా ఈ పాటే వినిపిస్తోంది. యూట్యూబ్ లో మిలియన్ల వ్యూస్, లక్షల కొలదీ లైక్స్ తో ట్రెండింగ్ లో దూసుకుపోతోంది. వింటేజ్ డీఎస్పీ బ్యాక్ అంటూ ఫ్యాన్స్ పోస్టులు పెడుతున్నారు. ఇదంతా బాగానే ఉంది కానీ.. ట్యూన్ మాత్రం గతంలో దేవిశ్రీ పాటలను గుర్తుకు తెస్తోందని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఒరిజినల్ ట్యూన్స్ ని బయటకి తీసి ట్రోలింగ్ షురూ చేశారు. శ్రీను వైట్ల దర్శకత్వంలో వెంకటేష్ నటించిన 'నమో వేంకటేశ' సినిమాకి దేవిశ్రీ ప్రసాద్ మ్యూజిక్ అందించిన సంగతి తెలిసిందే. ఇందులో శంకర్ మహదేవన్ పాడిన 'డింగ్ డాంగ్' అనే పాట మంచి హిట్టయింది. ఇప్పుడు 'దేఖ్ లేంగే సాలా' సాంగ్ కోసం డీఎస్పీ అదే ట్యూన్ ని రిపీట్ చేశాడని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. రెండు పాటలను మిక్స్ చేసి మీమ్స్ చేస్తున్నారు. అలానే ఇదే ట్యూన్ ని గతంలో 'జులాయి' సినిమాలో బ్యాగ్రౌండ్ స్కోర్ గా ఉపయోగించినట్లు మరికొన్ని పోస్టులు పెడుతున్నారు. ఈరోజుల్లో ఏదైనా పెద్ద సినిమా నుంచి సాంగ్ వచ్చిందంటే చాలు, కాపీ అంటూ సోషల్ మీడియాలో ట్రోల్ చేయడం కామన్ అయిపోయింది. ముఖ్యంగా తమన్ సాంగ్స్ పై విపరీతమైన ట్రోలింగ్ జరుగుతుంది. కాపీ క్యాట్ అని, అమ్మ అన్నం పెట్టదని 'కింగ్' సినిమాలోని సీన్స్ తో మీమ్స్ చేసి వైరల్ చేస్తుంటారు. అయితే ఇప్పుడు 'దేఖ్ లేంగే సాలా' పాటతో దేవిశ్రీ ప్రసాద్ కూడా దొరికిపోయాడని అంటున్నారు. కాకపోతే పక్క మ్యూజిక్ డైరెక్టర్ ట్యూన్స్ కాపీ చేయకుండా, తన పాటలనే మళ్లీ రిపీట్ చేస్తున్నాడని సెటైర్లు వేస్తున్నారు. అయితే సినిమాల్లో వాడిన బీజీఎమ్స్ తో మ్యూజిక్ డైరెక్టర్లు సాంగ్స్ కంపోజ్ చేయడం కొత్తేమీ కాదని, గతంలోనూ అనేకమంది సంగీత దర్శకులు చేశారని, దేవీశ్రీని విమర్శించడం సరికాదని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. ఈ సంగతి అటుంచితే.. 'దేఖ్ లేంగే సాలా' సాంగ్ యూట్యూబ్ లో న్యూ రికార్డ్స్ క్రియేట్ చేస్తోంది. 24 గంటల్లో 29.6 మిలియన్లకు పైగా వ్యూస్ రాబట్టిన పాటగా నిలిచిందని మైత్రీ మూవీ మేకర్స్ ఎక్స్ లో పోస్ట్ పెట్టారు.




# మహేశ్‌బాబు తండ్రిగా టాలెంటెడ్ యాక్టర్



దర్శకధీరుడు రాజమౌళిఉసూపర్‌స్టార్ మహేష్‌బాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'వారణాసి'పై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. గ్లోబ్ ట్రోటర్ ఈవెంట్‌లో విడుదలైన మహేష్ ఫస్ట్‌లుక్, 'వారణాసి ప్రపంచం' గ్లింప్స్‌కు అద్భుత స్పందన వచ్చింది. తాజాగా ఈ సినిమాలో మహేష్ తండ్రి పాత్రకు ప్రకాశ్ రాజ్‌ను ఎంపిక చేసినట్టు వార్తలు వైరల్ అవుతున్నాయి. ఇప్పటికే ఆయన షూటింగ్‌లో పాల్గొన్నారనే టాక్ నడుస్తోంది. గతంలో మహేష్ఉప్రకాశ్ రాజ్ కాంబో ఎన్నో హిట్లు ఇచ్చిన నేపథ్యంలో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై అధికారిక ప్రకటన త్వరలో వచ్చే అవకాశం ఉంది. దర్శకధీరుడు రాజమౌళి దర్శకత్వంలో సూపర్‌స్టార్ మహేష్‌బాబు హీరోగా తెరకెక్కుతున్న ' వారణాసి ' చిత్రంపై అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. రాజమౌళి సినిమా అంటేనే ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి నెలకొనడం సహజం. అందులోనూ తొలిసారి మహేష్‌బాబుతో ఆయన చేస్తున్న ప్రాజెక్ట్ కావడంతో ఈ సినిమాపై అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక దృష్టి పడింది. ఇటీవల నిర్వహించిన గ్లోబ్ ట్రోటర్ ఈవెంట్ ఈ సినిమాకు సంబంధించిన హైప్‌ను మరో స్థాయికి తీసుకెళ్లింది. ఆ వేదికపై విడుదలైన మహేష్‌బాబు ఫస్ట్‌లుక్, అలాగే 'వారణాసి ప్రపంచం' గ్లింప్స్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. విజువల్స్, టోన్, మైథాలజీ, అడ్వెంచర్ మిక్స్ అన్నీ కలిసి ఇది రాజమౌళి కెరీర్‌లో మరో మైలురాయిగా నిలవబోతుందనే నమ్మకాన్ని కలిగించాయి. ఇదే ఈవెంట్‌లో రాజమౌళి దేవుడిపై చేసిన వ్యాఖ్యలు కూడా చర్చనీయాంశమయ్యాయి. అసలు విషయానికి వస్తే 'వారణాసి'కి సంబంధించిన మరో కీలక అప్‌డేట్ సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. ఈ సినిమాలో మహేష్‌బాబు తండ్రి పాత్ర అత్యంత కీలకంగా ఉండబోతుందని సమాచారం. ఈ పాత్ర కోసం పలువురు సీనియర్ నటులతో లుక్ టెస్టులు నిర్వహించిన రాజమౌళి చివరకు ప్రకాష్‌రాజ్‌ని ఫిక్స్ చేశారని తెలుస్తోంది. అధికారిక ప్రకటన ఇంకా రాలేదుగానీ ప్రకాశ్ రాజ్ ఇప్పటికే షూటింగ్ లొకేషన్‌లో అడుగుపెట్టారని, ఆయనపై కొన్ని ముఖ్యమైన సన్నివేశాల చిత్రీకరణ కూడా మొదలైందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో "మహేష్ తండ్రిగా ప్రకాశ్ రాజ్" అన్న వార్త నెట్టింట వైరల్‌గా మారింది. ఈ కాంబినేషన్‌కు ఉన్న ట్రాక్ రికార్డ్ అభిమానులను మరింత ఉత్సాహపరుస్తోంది. గతంలో ఒక్కడు, పోకిరి, అతడు, అర్జున్, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, దూకుడు వంటి సినిమాల్లో మహేష్‌బాబు ఉ ప్రకాశ్ రాజ్ కలిసి నటించారు. ముఖ్యంగా దూకుడు, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు చిత్రాల్లో ప్రకాశ్ రాజ్ మహేష్‌కు తండ్రిగా కనిపించి బలమైన ఎమోషన్‌ను పండించారు. ఇప్పుడు అదే రిలేషన్‌షిప్ మరోసారి రాజమౌళి స్కేల్‌లో రూపుదిద్దుకోబోతుందంటే అభిమానుల్లో సహజంగానే ఆనందం కనిపిస్తోంది. "హిట్ కాంబినేషన్ రీటర్న్స్" అంటూ సోషల్ మీడియాలో కామెంట్స్ వెల్లువెత్తుతున్నాయి. మొదట్లో మహేష్ తండ్రి పాత్రకు మాధవన్ పేరు వినిపించింది. కానీ ఆ వార్తల్లో నిజం లేదని, మాధవన్ ఈ సినిమాలో మరో కీలకమైన మైథాలజికల్ టచ్ ఉన్న పాత్రలో కనిపించనున్నారని సమాచారం. ఇక కథ పరంగా చూస్తే, మహేష్‌బాబు ఈ చిత్రంలో ఐదు విభిన్న పాత్రల్లో కనిపించనున్నాడన్న ప్రచారం సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతోంది. మహేశ్‌ని రాముడిగా చూపించబోతున్నట్లు రాజమౌళి ఇప్పటికే ప్రకటించారు. ఇండియన్ సినిమా హిస్టరీలోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా, మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. పాన్ వరల్డ్ మూవీగా తెరకెక్కుతోన్న 'వారణాసి' 2027 సమ్మర్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. రాజమౌళి మార్క్ విజన్, మహేష్‌బాబు స్టార్ పవర్, బలమైన పాత్రల కాస్టింగ్‌తో 'వారణాసి' నిజంగానే గ్లోబల్ మూవీగా మారుతున్నట్టు తాజా అప్‌డేట్స్ స్పష్టం చేస్తున్నాయి.

# బాలీవుడ్‌పై మనసుపడ్డ ఎన్టీఆర్ హీరోయిన్..



కన్నడ నుంచి దక్షిణాది సినిమాల్లో వేగంగా గుర్తింపు తెచ్చుకున్న నటి రుక్మిణి వసంత్ ప్రస్తుతం కెరీర్ పీక్ దశలో ఉంది. 'సప్త సాగరాలు దాటి', 'కాంతార చాప్టర్ 1' సినిమాలతో ఆమెకు భారీ బ్రేక్ వచ్చింది. తెలుగులో ప్రస్తుతం ఎన్టీఆర్ఉప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'డ్రాగన్'లో హీరోయిన్‌గా నటిస్తోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో హిందీ భాషపై తన ఆసక్తిని వెల్లడించిన రుక్మిణి, త్వరలోనే బాలీవుడ్‌లో అడుగుపెట్టే అవకాశాలున్నట్లు హింట్ ఇచ్చింది. దీంతో ఇప్పటికే హిందీ ప్రాజెక్ట్‌పై చర్చలు జరుగుతున్నాయనే టాక్ వినిపిస్తోంది. 'కాంతార' విజయం తర్వాత ఆమె రెమ్యునరేషన్ కూడా పెరిగినట్లు సమాచారం. కన్నడ చిత్ర పరిశ్రమ నుంచి వచ్చి తక్కువ కాలంలోనే దక్షిణాదిలో ప్రత్యేక గుర్తింపు సంపాదించిన నటి రుక్మిణి వసంత్ ప్రస్తుతం తన కెరీర్‌లో పీక్స్ స్టేజ్‌ని అనుభవిస్తోంది. 2019లో కన్నడ సినిమా 'బీర్బల్'తో హీరోయిన్‌గా పరిచయమైన రుక్మిణికి, 2023లో విడుదలైన 'సప్త సాగరాలు దాటి' చిత్రం టర్నింగ్ పాయింట్‌గా నిలిచింది. ఆ సినిమాలో ఆమె చూపించిన సహజ నటన, ఆకట్టుకునే క్యూట్ లుక్స్ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ఆ తర్వాత వచ్చిన 'కాంతార చాప్టర్ 1'లో కీలక పాత్రతో బ్లాక్‌బస్టర్ హిట్‌ను తన ఖాతాలో వేసుకుంది. ఈ విజయం రుక్మిణి కెరీర్‌ను ఒక్కసారిగా నెక్ట్స్ లెవల్‌కి తీసుకెళ్లింది. తెలుగులో నిఖిల్ హీరోగా తెరకెక్కిన 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' ఆశించిన స్థాయిలో ఆడకపోయినా, ఆమెకు అవకాశాల పరంగా మాత్రం ఎలాంటి లోటు రాలేదు. ప్రస్తుతం యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా, ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'డ్రాగన్'లో హీరోయిన్‌గా నటిస్తూ రుక్మిణి మరింత పెద్ద అడుగు వేస్తోంది.

**బాగానే కాకా పడుతోందిగా!**

ఈ ప్రాజెక్ట్ ఆమెను పాన్ ఇండియా స్థాయిలో మరోసారి బలంగా నిలబెడుతుందని ఇండస్ట్రీ వర్గాలు భావిస్తున్నాయి. ఇటీవలే 'కాంతార చాప్టర్ 1'లో శక్తివంతమైన పాత్రతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన రుక్మిణి, భాషా పరిమితులను దాటి వరుసగా అవకాశాలు అందుకుంటోంది. ఇప్పుడు ఆమె చూపు బాలీవుడ్ వైపుగా మళ్లిందన్న వార్తలు ఆసక్తికరంగా మారాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రుక్మిణి, హిందీ భాషపై తన అభిప్రాయాలను వెల్లడిస్తూ అందరి దృష్టిని ఆకర్షించింది. చిన్నప్పటి నుంచే హిందీ తనకు పరిచయమైన భాషేనని, బాలీవుడ్ సినిమాల పట్ల ఎప్పుడూ ప్రత్యేక ఆసక్తి ఉండేదని ఆమె చెప్పింది. తన కుటుంబానికి ఆర్మీ నేపథ్యం ఉండటమే ఇందుకు కారణమై ఉండొచ్చని ఆమె అభిప్రాయపడింది. అయితే ఇప్పటివరకు హిందీ సినిమాల్లో నటించే అవకాశం రాకపోయినా, ఆ భాషలో భావోద్వేగాలను వ్యక్తపరచే పాత్ర చేయాలనే కోరిక తనలో బలంగా ఉందని రుక్మిణి పేర్కొంది. హిందీ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టే అవకాశం గురించి ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయని, దేవుడి దయతో త్వరలోనే ఆ ప్రయాణం మొదలవుతుందని ఆమె హింట్ ఇవ్వడంతో అభిమానుల్లో ఉత్కంఠ పెరిగింది. దీంతో రుక్మిణి ఇప్పటికే ఓ బాలీవుడ్ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లేనని సినీవర్గాల్లో ఊహాగానాలు మొదలయ్యాయి. ఒకవైపు దక్షిణాదిలో స్టార్ హీరోల సినిమాలు, మరోవైపు బాలీవుడ్ అవకాశాలు ఆమె కెరీర్‌ను మరింత విస్తరించేలా చేస్తున్నాయి. ఇక పారితోషికం విషయంలోనూ రుక్మిణి స్థాయి గణనీయంగా పెరిగినట్లు సమాచారం. కెరీర్ తొలినాళ్లలో రూ.లక్షల్లో రెమ్యునరేషన్ తీసుకున్న ఆమె 'కాంతార చాప్టర్ 1' కోసం దాదాపు కోటి రూపాయల రెమ్యునరేషన్ తీసుకున్నారని టాక్. ఆ సినిమా ఘన విజయం సాధించడంతో, ఎన్టీఆర్ ఉ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'డ్రాగన్' చిత్రానికి ఆమె రూ.కోటిన్నర వరకు డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. తాజాగా తనను కలుస్తున్న దర్శక నిర్మాతలతో కూడా పాత్ర ప్రాధాన్యత, పారితోషికం విషయంలో రాజీ పడడం లేదని సమాచారం. మొత్తంగా చూస్తే, రుక్మిణి వసంత్ కెరీర్ ప్రస్తుతం గోల్డెన్ ఫేజ్‌లో ఉందని, సౌత్‌తో పాటు బాలీవుడ్‌లోనూ ఆమె సత్తా చాటే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jagananna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com